ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్ముందు మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## మాజీ రక్షణ మంత్రులకు మరణశిక్ష

- అవినీతి కేసులో చైనా కోర్టు సంచలన తీర్పు
- లంచాల ఆరోపణలపై కఠిన చర్యలు
- జిన్‌పింగ్ అవినీతి వ్యతిరేక పోరుకు మరో మలుపు

బీజింగ్, మే 8: చైనాలో అవినీతి వ్యతిరేక చర్యలు మరింత కఠినంగా మారుతున్నాయి. దేశ మాజీ రక్షణ మంత్రులు వి ఫెంగీ, లీ షాంగ్‌పూకు చైనా మిలిటరీ కోర్టు మరణశిక్ష విధించడం అంతర్జాతీయంగా సంచలనంగా మారింది. అయితే రెండు

➢ 2వ పేజిలో..

SATURDAY 09TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 52 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 09 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 52 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- అభివృద్ధిపై సీఎం ఫోకస్
- 2027 నాటికి పనులు పూర్తి
- బాలాజీ ఆలయానికి భూమిపూజ
- విద్య, పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి



కొడంగల్, మే 8 అభివృద్ధి విషయంలో రాజకీయాలు, గుంపులు, గ్రూపులు పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేస్తే కొడంగల్ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులను 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం.. నియోజకవర్గ భవిష్యత్‌పై భారీ ప్రణాళికలను వెల్లడించారు. కొడంగల్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొడంగల్ బాలాజీ ఆలయాన్ని తెలంగాణ పేదల తిరుపతిగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్‌లో 430 పడకల

➢ మిగతా 2వ పేజిలో..



## రిటైర్డ్ ఐపీఎస్ భార్య హత్య కేసులో సంచలనం

- పనిమనిషిపైనే హత్య ఆరోపణలు
- బంగారం, నగదుతో పరారైన నిందితులు
- దర్యాప్తును పర్యవేక్షించిన డీజీపీ

హైదరాబాద్, మే 8 హైదరాబాద్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య సునంద హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో ఇంట్లో పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన పనిమనిషి కల్పన ప్రధాన నిందితురాలిగా పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం.. కల్పన మరో ఇద్దరితో కలిసి ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఈ హత్యకు పాల్పడినట్లు

➢ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి



- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు
- పోలీస్ వ్యవస్థను రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆరోపణ
- ప్రజల భద్రతపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్

హైదరాబాద్, మే 8 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

➢ మిగతా 2వ పేజిలో..

## భవిష్యత్ సవాళ్లకు సిద్ధంగా ఉండాలి

- జైపూర్‌లో సంయుక్త కమాండర్ల సమావేశం
- ఆపరేషన్ సిందూర్‌పై రాజ్‌నాథ్ ప్రశంసలు
- సైనిక దళాల సామర్థ్యంపై కేంద్ర మంత్రి నమ్మకం

జైపూర్, మే 8 దేశ భద్రతా పరిస్థితులు వేగంగా మారుతున్న నేపథ్యంలో భారత సాయుధ దళాలు భవిష్యత్ సవాళ్లకు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో నిర్వహించిన సంయుక్త కమాండర్ల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న భౌగోళిక, రాజకీయ అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సైన్యం అత్యాధునిక వ్యూహాలతో

➢ మిగతా 2వ పేజిలో..

## మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ కళాశాలలు

- నైపుణ్యాభివృద్ధి, ఏఐ శిక్షణపై సీఎం రేవంత్ దృష్టి
- జీవనోపాధికి ఉపయోగపడే విద్య అందించాలని ఆదేశం
- మైనారిటీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష



హైదరాబాద్, మే 8 మైనారిటీ విద్యార్థుల కోసం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి, కృత్రిమ మేధస్సు శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనారిటీ సంక్షేమ

➢ మిగతా 2వ పేజిలో..

# తమిళనాడులో రాజకీయ సంచలనం

- డీఎంకే--ఏఐఏడీఎంకే కలయికపై జోరుగా ప్రచారం
- టీవీకే ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ ప్రయత్నాలు
- "డీఎంకే--ఏఐఏడీఎంకే కలిస్తే 107 మంది ఎమ్మెల్యేల రాజీనామా"
- రాష్ట్ర రాజకీయాల్లో వేడెక్కిన అధికార పోరు



చెన్నై, మే 8 తమిళనాడు రాజకీయాలు ఒక్కసారిగా ఉత్కంఠభరితంగా మారాయి. ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా స్పష్టత రాకపోవడంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. టీవీకే ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ, ఇతర పార్టీల నుంచి పూర్తి స్థాయి మద్దతు మాత్రం లభించడం లేదు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త కూటముల చర్చ మొదలైంది. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు వేర్వేరు కూటముల్లో కొనసాగుతున్నాయి. కొన్ని పార్టీలు డీఎంకేతో, మరికొన్ని ఏఐఏడీఎంకేతో చేతులు కలిపాయి. ఇప్పుడు టీవీకేకు మద్దతు ఇవ్వాలంటే ఆయా కూటములను విడిచిపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయంగా ఇది ప్రమాదకరమవుతుందనే భావనతో చాలా పార్టీలు వెనక్కి తగ్గుతున్నట్లు సమాచారం. దీంతో విజయ్ ప్రభుత్వ ఏర్పాటుపై అనిశ్చితి నెలకొంది.

ఇదే సమయంలో తమిళనాడులో బద్ధ శత్రువులుగా భావించే డీఎంకే, ఏఐఏడీఎంకే కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలపై జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ అంశంపై స్పందించిన విజయ్.. ఒకవేళ ఈ రెండు పార్టీలు కలిసి అధికారంలోకి వస్తే టీవీకే తరఫున గెలిచిన 107 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారని హెచ్చరించారు. విజయ్ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. మొదట్లో టీవీకే ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటుపై డీఎంకే, ఏఐఏడీఎంకే సానుకూలంగా స్పందించినట్లు ప్రచారం జరిగింది. కానీ పరిస్థితులు మారడంతో ఇప్పుడు రెండు పార్టీలు కొత్త రాజకీయ వ్యూహాలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో తమిళనాడు రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారాయి. అయితే ఏఐఏడీఎంకేతో పొత్తు వార్తలను డీఎంకే

➢ మిగతా 2వ పేజిలో..



## ఉచిత బస్సు పథకాలపై పెరుగుతున్న ఫిర్యాదులు

- బస్టాప్‌ల వద్ద ఆగని బస్సులతో ప్రయాణికుల ఇబ్బందులు
- రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆర్టీసీ సేవలపై అసంతృప్తి
- ప్రజా రవాణాలో నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు

హైదరాబాద్, మే 8 తెలుగు రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాలు అమలవుతున్న నేపథ్యంలో ఆర్టీసీ సేవలపై ప్రజల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా బస్టాప్‌ల వద్ద ప్రయాణికులు వేచి ఉన్నప్పటికీ బస్సులు ఆగకుండా వెళ్లిపోవడం, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం, సమయపాలన లేకపోవడం వంటి అంశాలు ప్రయాణికుల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి. తాజాగా కృష్ణా జిల్లాలో జరిగిన ఘటన ఈ సమస్యను మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. కృష్ణా జిల్లా కంకిపాడు ప్రాంతంలో బస్టాప్‌లో పలువురు ప్రయాణికులు వేచి చూస్తుండగా ఓ ఆర్టీసీ బస్సు ఆగకుండా వెళ్లిపోవడంపై పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కారుతో బస్సును అడ్డగించి డ్రైవర్, కండక్టర్‌ను నిలదీసిన ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. ప్రయాణికులను పట్టించుకోకుండా వ్యవహరిస్తే

➢ మిగతా 2వ పేజిలో..

## తమిళనాడులో రాజకీయ సంచలనం

ఖండించింది. పార్టీ అధికార ప్రతినిధి టీకేఎస్ ఎలంగోవన్ మాట్లాడుతూ ఈ ప్రచారంలో నిజం లేదన్నారు. గవర్నర్ విజయ్ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఈ నెల 10 వరకు గడువు ఇచ్చారని, ఆ తర్వాత పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇక డీఎంకే--ఏఐఏడీఎంకే పొత్తు అనైతికమని కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. దీంతో తమిళనాడులో అధికార పోరు మరింత వేడెక్కింది. ఇప్పుడు రాష్ట్ర ప్రజల దృష్టంతా ఒక్కటే.. విజయ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తారా? లేక డీఎంకే--ఏఐఏడీఎంకే కొత్త కూటమి అధికారంలోకి వస్తుందా? అన్నదానిపై నిలిచింది.

## కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ఆసుపత్రి నిర్మాణానికి కూడా సీఎం శంకుస్థాపన చేశారు. అలాగే దౌల్తాబాద్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతంలో ఇప్పుడు సమగ్ర అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. కొడంగల్ ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళిక రూపొందించినట్లు సీఎం వెల్లడించారు. 225 ఎకరాల్లో మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటీఐ, సైనిక్ స్కూల్స్‌తో కూడిన ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గతంలో చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు కొడంగల్‌కు వచ్చే పరిస్థితిని తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు.

మక్తల్--నారాయణపేట--కొడంగల్ ప్రాంతాలకు సాగునీరు అందించే ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. కృష్ణా నది జలాలతో ఈ ప్రాంత భూములు తడవాలని, ఇందుకోసం భూసేకరణ పూర్తైందని, అవసరమైన అనుమతులు కూడా వచ్చాయని తెలిపారు. పనుల పురోగతిపై ప్రతి నెల సమీక్ష నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కోరారు. ఈ ప్రాంతంలో రైల్వే, పరిశ్రమల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కృష్ణా--వికారాబాద్ రైల్వే లైన్‌కు సూత్రప్రాయ అనుమతి వచ్చిందని వెల్లడించారు. టేకులగోడు ప్రాంతంలో భారీ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆరు నెలల్లో పరిశ్రమ నిర్మాణం ప్రారంభమైతే స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.లగచర్ల వద్ద భారీ ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం చేపడుతున్నామని, కోస్గి నుంచి అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 300 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణం జరుగుతోందని సీఎం వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కొడంగల్ ప్రాంత ఆర్థిక పరిస్థితి పూర్తిగా మారిపోతుందని చెప్పారు. కొడంగల్ బాలాజీ ఆలయం పునర్నిర్మాణం రాజకీయాలకు అతీతమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని సీఎం స్పష్టం చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి వచ్చే భక్తులకు కూడా ఇది ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణం ద్వారా కొడంగల్ పేరు దేశవ్యాప్తంగా వినిపించేలా చేస్తామని అన్నారు.

సుందర వరదాచార్యుల చివరి కోరిక మేరకు ఆలయ అభివృద్ధి చేపడుతున్నామని సీఎం గుర్తుచేశారు. వారి సేవలను గుర్తుంచుకునేలా ఆలయ ప్రాంగణంలోని ఒక విడిదికి వారి పేరు పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాంత ప్రజలు చిన్న చిన్న విభేదాలు పక్కనపెట్టి అభివృద్ధి కోసం కలిసిరావాలని సీఎం పిలుపునిచ్చారు. "ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొడంగల్ బిడ్డ మీ ముందున్నాను. కొడంగల్ అభివృద్ధి నా బాధ్యత. ఈ ప్రాంత ప్రతిష్టను దేశస్థాయికి తీసుకెళ్లేలా ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న నేర ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.పోలీస్ యంత్రాంగాన్ని రాజకీయ కక్షసాధింపులకు, ప్రతిపక్ష నాయకులను వేధించడానికి వినియోగిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజల భద్రత, రక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతోందని అన్నారు. శాంతిభద్రతల పరిస్థితిపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే హైదరాబాద్ ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య హత్యకు గురవడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు.అదే విధంగా సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై యువకుడిని కత్తితో పొడిచి చంపిన ఘటన ప్రజల్లో భయాందోళనలు పెంచిందని అన్నారు. ఇటువంటి సంఘటనలు రాష్ట్రంలో పెరుగుతున్న అభద్రతా పరిస్థితులకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. నేరాల నియంత్రణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వాన్ని విమర్శించే సోషల్ మీడియా వేదికలపై కేసులు పెట్టడానికి వినియోగిస్తోందని ఆరోపించారు.పోలీస్ వ్యవస్థను రాజకీయ అవసరాలకు వాడుకోవడం వల్లే శాంతిభద్రతలు కుప్పకూలాయని కేటీఆర్ అన్నారు. మహిళలపై నేరాలు, సైబర్ నేరాలు రాష్ట్రంలో భారీగా పెరిగాయని తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలను ప్రస్తావించారు. హోంశాఖను కూడా తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే రాజకీయ వేధింపులు ఆపి పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో భరోసా కల్పించేలా పోలీసులు వృత్తిపరంగా పనిచేసే పరిస్థితులు కల్పించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని కోరారు.

## రిటైర్డ్ ఐపీఎస్ భార్య హత్య కేసులో సంచలనం

అనుమానిస్తున్నారు. సునందను హత్య చేసిన అనంతరం ఇంట్లో ఉన్న బంగారం, నగదును బ్యాగుల్లో సర్దుకుని ముగ్గురు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. ఇంట్లోని సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా దర్యాప్తును వేగవంతం చేశారు.ఈ కేసు తీవ్ర సంచలనం రేపడంతో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ స్వయంగా ఘటనాస్థలాన్ని పరిశీలించారు. దర్యాప్తు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు. హత్యకు గల పూర్తి కారణాలు, దోపిడీకి సంబంధించిన వివరాలు దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అవకాశముందని పేర్కొన్నారు.

# ఉచిత బస్సు పథకాలపై పెరుగుతున్న ఫిర్యాదులు

➤ మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాలు ప్రజల్లో విపరీత ఆదరణ పొందుతున్నాయి. గ్రామీణ ప్రాంత మహిళలు, ఉద్యోగులు, విద్యార్థినులు, వృద్ధులు పెద్దఎత్తున ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారు. అయితే ప్రయాణికుల సంఖ్య పెరిగినా అందుకు తగ్గట్లుగా సేవలు మెరుగుపడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాలాచోట్ల బస్సులు పూర్తిగా నిండిపోయి రావడం, కొన్ని ప్రాంతాల్లో బస్సులు అసలు ఆగకపోవడం, సమయానికి రాకపోవడం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు ఎప్పుడు వస్తుందో తెలియక గంటల తరబడి బస్టాప్‌ల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని చెబుతున్నారు. కొందరు డ్రైవర్లు బస్టాప్‌లలో ప్రయాణికులు కనిపించినా బస్సులు ఆపడం లేదనే ఆరోపణలు కూడా పెరుగుతున్నాయి. మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

తెలంగాణలో కూడా ఇదే తరహా ఫిర్యాదులు తరచూ వినిపిస్తున్నాయి. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో రద్దీ గణనీయంగా పెరిగింది. అయితే కొన్ని మార్గాల్లో సరిపడా బస్సులు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగర ప్రాంతాల్లో బస్సులు ఆగకుండా వెళ్లిపోవడం, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ సర్వీసులు నడపడం వంటి సమస్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా రవాణా వ్యవస్థలో సిబ్బంది ప్రవర్తన కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొందరు డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులతో సరిగా మాట్లాడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉచిత పథకాల కారణంగా రద్దీ పెరిగిందని చెబుతూ ప్రయాణికులపై అసహనం వ్యక్తం చేస్తున్న ఘటనలు కూడా బయటపడుతున్నాయి. దీంతో ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో ప్రతికూల భావన ఏర్పడే ప్రమాదం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఆర్టీసీ సేవలు ప్రజల జీవితాల్లో కీలక భాగంగా మారాయి. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు బస్సు ప్రయాణమే ప్రధాన ఆధారం. అలాంటి పరిస్థితుల్లో బస్సులు ఆగకపోవడం లేదా సమయానికి అందుబాటులో లేకపోవడం ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రభుత్వాలు పథకాలు ప్రవేశపెట్టడం మాత్రమే కాకుండా వాటి అమలుపై కూడా కఠినంగా పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రజా రవాణా సేవలు మెరుగుపడితేనే ఉచిత బస్సు పథకాల అసలు లక్ష్యం నెరవేరుతుందని నిపుణులు చెబుతున్నారు. అవసరమైన చోట అదనపు బస్సులు ఏర్పాటు చేయడం, సిబ్బందికి బాధ్యతాయుత విధులపై శిక్షణ ఇవ్వడం, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆర్టీసీ సేవల నాణ్యత పెంపుపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాల్సిన అవసరం మరింత స్పష్టంగా కనిపిస్తోంది.

## భవిష్యత్ సవాళ్లకు సిద్ధంగా ఉండాలి

➤ మొదటి పేజి తరువాయి

ముందుకు సాగాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, వేగవంతమైన నిర్ణయాలు, సమన్వయంతో దేశ రక్షణ వ్యవస్థ మరింత బలపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా "ఆపరేషన్ సిందూర్" మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సైనిక నాయకత్వాన్ని రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. ఆపరేషన్ సిందూర్ భారత సాయుధ దళాల వేగవంతమైన, కచ్చితమైన చర్యలకు నిదర్శనమని కొనియాడారు.దేశ భద్రత విషయంలో భారత సైన్యం అత్యున్నత స్థాయి అప్రమత్తతతో పనిచేస్తోందని కేంద్ర మంత్రి అన్నారు. భవిష్యత్ యుద్ధ పరిస్థితులను ఎదుర్కొనేలా దళాలు సన్నద్ధంగా ఉండాలని సూచించారు.సైనిక ఆధునీకరణ, వ్యూహాత్మక ప్రణాళికలు, అంతర్జాతీయ పరిస్థితులపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. భారత సాయుధ దళాల సామర్థ్యం ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందుతోందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.

## మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ కళాశాలలు

శాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ఈ ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కోర్సులకు మాత్రమే పరిమితం కాకుండా విద్యార్థుల జీవనోపాధికి ఉపయోగపడే శిక్షణ అందించాలని పేర్కొన్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందిస్తున్నట్లే ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని సీఎం సూచించారు. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల్లో ఎంపికైన మైనారిటీ అభ్యర్థుల్లో ఆసక్తి ఉన్న వారిని ఎంపిక చేసి మైనారిటీ సంక్షేమ శాఖలో బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. శాఖ చేపట్టే కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగేలా వారిని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాల్లో గ్రూప్స్‌లో ఎంపికైన అభ్యర్థులు, క్రీడాకారులను ఆహ్వానించి విద్య, క్రీడల ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. ఇమామ్‌లు, మౌజమ్‌లకు అందించే గౌరవ వేతనాలను క్రమం తప్పకుండా విడుదల చేయాలని అధికారులకు ఆదేశించారు.భూమి అందుబాటులో ఉన్న చోట ఖబర్‌స్తాన్‌లకు స్థలాలు కేటాయిస్తామని సీఎం తెలిపారు. డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే రెట్రోఫిట్టింగ్ ప్రణాళిక ద్వారా ఆటోడ్రైవర్ల ఇంధన వ్యయాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా గుడి, మసీదు, చర్చి, గురుద్వారా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భారత దేశ వైవిధ్య సంస్కృతిని, తెలంగాణ గంగా-జమునా తెహ్‌జీబ్ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ఆ నిర్మాణాలు ఉండాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## చాహల్ వాపింగ్ కలకలం..

ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతున్న సమయంలో పంజాబ్ కింగ్స్ ( వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఒక నెగటివ్ న్యూస్ తో హెడ్ లైన్స్ లోకి వచ్చాడు. విమాన ప్రయాణంలో చాహల్ వాపింగ్ చేస్తూ కనిపించాడనే వార్త ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. పంజాబ్ టీమ్ సభ్యులు అహ్మదాబాద్ నుండి హైదరాబాద్ వస్తున్న సమయంలో ఈ ఇన్సిడెంట్ జరిగినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలు, ఫోటోలు చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. నిజానికి ఈ విషయం బయటకు రావడానికి టీమ్ మేట్ అర్ష్‌దీప్ సింగ్ కారణమయ్యాడు. అతను షూట్ చేసిన ఒక వ్లాగ్‌లో చాహల్ ఇ-సిగరెట్ వాడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. పక్కనే శశాంక్ సింగ్ వంటి ఇతర ప్లేయర్లు కూడా ఉన్నారు. అయితే ఈ వీడియో వైరల్ అవ్వగానే, పంజాబ్ కింగ్స్ యాజమాన్యం లేదా అర్ష్‌దీప్ సింగ్ ఆ వీడియోను ఎడిట్ చేసి, చాహల్ ఉన్న సీన్లను కట్ చేసి మళ్ళీ అప్లోడ్ చేశారని నెటిజన్లు స్క్రీన్ షాట్లతో సహా నిరూపిస్తున్నారు. విమానంలో ఇలాంటి పనులు చేయడం తోటి ప్రయాణికుల భద్రతకు ముప్పు కలిగించడమేనని సోషల్ మీడియా యూజర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఐపీఎల్ 2026లో వాపింగ్ వివాదం రావడం ఇది రెండోసారి. కొన్ని రోజుల క్రితమే రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్, పంజాబ్ కింగ్స్ తో మ్యాచ్ జరుగుతున్న సమయంలో డ్రెస్సింగ్ రూమ్ లో వాపింగ్ చేస్తూ కెమెరాకు చిక్కాడు. ఆ విషయంలో బీసీసీఐ సీరియస్ అయ్యి, పరాగ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. ఇప్పుడు చాహల్ కూడా అదే తరహాలో దొరికిపోవడంతో క్రమశిక్షణపై చర్చ మొదలైంది.ఈ వివాదాలపై టీమిండియా సీనియర్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్ ద్వారా స్పందించాడు. ముఖ్యంగా రియాన్ పరాగ్ ఇన్సిడెంట్ ను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇలాంటివి కెరీర్ కు అస్సలు మంచిది కాదని అన్నాడు. మీ పర్సనల్ లైఫ్ లో ఏం చేసినా ఎవరికీ అభ్యంతరం ఉండదని, కానీ ఒక పబ్లిక్ స్పేస్ లో ఉన్నప్పుడు, ముఖ్యంగా ఒక టీమ్ కు లీడర్ గా, ఎంతో మంది యువతకు ఇన్స్పిరేషన్ గా ఉన్నప్పుడు బాధ్యతగా ఉండాలని హితవు పలికాడు. ఇలాంటి చిన్న చిన్న తప్పుల వల్ల మొత్తం ఇమేజ్ డ్యామేజ్ అయ్యే ఛాన్స్ ఉందని అశ్విన్ హెచ్చరించాడు. ప్రస్తుతానికి ఈ వీడియోపై పంజాబ్ కింగ్స్ టీమ్ గానీ, చాహల్ గానీ ఎటువంటి స్టేట్మెంట్ ఇవ్వలేదు.

## మాజీ రక్షణ మంత్రులకు మరణశిక్ష

- అవినీతి కేసులో చైనా కోర్టు సంచలన తీర్పు
- లంచాల ఆరోపణలపై కఠిన చర్యలు
- జిన్‌పింగ్ అవినీతి వ్యతిరేక పోరుకు మరో మలుపు



బీజింగ్, మే 8: చైనాలో అవినీతి వ్యతిరేక చర్యలు మరింత కఠినంగా మారుతున్నాయి. దేశ మాజీ రక్షణ మంత్రులు వి ఫెంగీ, లీ షాంగ్‌ఫూకు చైనా మిలిటరీ కోర్టు మరణశిక్ష విధించడం అంతర్జాతీయంగా సంచలనంగా మారింది. అయితే రెండు సంవత్సరాల పాటు ఎటువంటి నేరానికి పాల్పడకుండా ఉంటే వారి శిక్షను జీవిత ఖైదుగా మార్చనున్నట్లు కోర్టు పేర్కొంది. అవినీతి కేసులో విచారణ అనంతరం ఈ తీర్పు వెలువడింది. వి ఫెంగీ లంచాలు తీసుకున్నట్లు, లీ షాంగ్‌ఫూ లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో సాక్ష్యాధారాలు బలంగా ఉన్నాయని భావించిన కోర్టు కఠిన శిక్ష విధించినట్లు సమాచారం. చైనా రక్షణ వ్యవస్థలో ఉన్న అత్యున్నత స్థాయి అధికారులపై ఇలాంటి చర్యలు తీసుకోవడం అక్కడి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ 2014 నుంచి అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ మిలిటరీ అధికారులు, రాజకీయ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక దర్యాప్తులు నిర్వహిస్తున్నారు. ఈ చర్యల్లో భాగంగా ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులు పదవులు కోల్పోగా, మరికొందరు జైలుశిక్షలు ఎదుర్కొన్నారు.ఈ ఏడాది జనవరిలో చైనా మిలిటరీ నాయకత్వంలో కూడా భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో 11 మంది సభ్యులతో శక్తివంతంగా ఉన్న సెంట్రల్ మిలిటరీ కమిషన్‌లో ప్రస్తుతం సభ్యుల సంఖ్య తగ్గినట్లు తెలుస్తోంది. జిన్‌పింగ్ తీసుకుంటున్న కఠిన నిర్ణయాలతో చైనా సైన్యంలో క్రమశిక్షణ పెరుగుతోందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అవినీతి వ్యతిరేక చర్యల కారణంగా జిన్‌పింగ్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే మాజీ రక్షణ మంత్రులు వి ఫెంగీ, లీ షాంగ్‌ఫూలతో జిన్‌పింగ్‌కు రాజకీయ విభేదాలు ఉన్నాయా అన్న అంశంపై మాత్రం స్పష్టత లేదు. ప్రస్తుతం ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా చర్చకు దారి తీసింది.

## టీమిండియా టీ20 జట్టులో నాయకత్వ మార్పు!?

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జాతీయ టీ20 జట్టులో కీలక నాయకత్వ మార్పుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో 2026 టీ20 ప్రపంచకప్ టైటిల్ టీమ్‌ఇండియా గెలిచినా.. తాజాగా ఐపీఎల్‌లో తాను ఫామ్ కోల్పోవడం వల్ల అతడ్ని ఆ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సీనియర్ ఆటగాడు ఇటీవల బ్యాటింగ్‌లో విఫలమవుతుండటంతో సెలక్షన్ కమిటీ ఆందోళన చెందుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. జాతీయ మీడియా నివేదిక ప్రకారం.. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, సూర్యకుమార్ ఇటీవల పరుగులు చేయకపోవడంతో అతడ్ని పక్కకి పెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అతడి స్థానంలో టీ20 జట్టుకు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 తర్వాత జరిగే ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు అతడిని కెప్టెన్‌గా చేసే అవకాశం కూడా ఉంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్‌గా అద్భుతమైన రికార్డు ఉన్నప్పటికీ.. వ్యక్తిగత ప్రదర్శన క్షీణించింది. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరఫున పది మ్యాచ్‌లలో అతను కేవలం 195 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అదే విధంగా ఈ టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ మణికట్టు సమస్యతో బాధపడుతున్నట్లు.. అసౌకర్యంగా బ్యాటింగ్ చేస్తున్నట్లు నివేదికలు తెలిపాయి. ఈ క్రమంలో శ్రేయస్ అయ్యర్ ఫామ్‌లో ఉండడం సహా కెప్టెన్‌గానూ రాణిస్తుండడం వల్ల అతడ్ని టీ20 జట్టులోకి తీసుకొనే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

పంజాబ్ కింగ్స్ ఆడిన తొలి ఏడు మ్యాచ్‌లలో ఆరు విజయాలు సాధించడంలో జట్టుకు నాయకత్వం వహించి, తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 333 పరుగులు సాధించాడు. అయితే ఈసారి టీ20 జట్టులోకి కొత్తదనాన్ని తీసుకురావాలని సెలెక్టర్లు చూస్తున్న తరుణంలో, అయ్యర్ నాయకత్వ లక్షణాలు, ఇటీవలి నిలకడ అతడిని ఆ పదవికి ప్రధాన పోటీదారుగా నిలిపాయని సమాచారం. కానీ, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి టీమ్‌ఇండియా ఒక్క టీ20ఐ సిరీస్‌లో కూడా ఓడిపోకపోవడం ఒక ఆసక్తికరమైన పరిస్థితిగా మిగిలిపోయింది. అయితే, ఇప్పుడు కేవలం బ్యాటర్‌గా అతని స్థానమే పరిశీలనలో ఉంది. మరోవైపు, శ్రేయస్ అయ్యర్ డిసెంబర్ 2023 నుండి ఏ టీ20 మ్యాచ్‌లోనూ ఆడలేదు. ఈ భారీ మార్పు రాబోయే 2028 ఒలింపిక్ క్రీడలపై ప్రభావం ఉంటుందని బీసీసీఐ సెలక్షన్ టీమ్ భావిస్తుంది.

## గడవంశీయగా పేరు మార్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు అభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా/ యాదగిరిగుట్ట : మే 8 / అక్షరం న్యూస్ -: :
దొమ్మర కులాన్ని గడవంశీయ గా పేరు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ,రాష్ట ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి ,పొన్నం ప్రభాకర్ కి మరియు అలెర్ ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కి గడవంశీయ కులస్తులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కుల సభ్యులు కంసాని మహేష్, భాస్కర్, రాములు మానెమ్మ, కంసాని సుజాత,కృష్ణ ,వెంకటేష్ ,జయంతి, చంద్రమౌళి, నరసింహారావు ,సుధాకర్ ,శంకర్, చందు, సుశీల, భారతమ్మ, అరుణ, నాగమణి, నీలమ్మ, పార్వతి పాల్గోవడం జరిగింది.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా/ యాదగిరిగుట్ట / మే 8 / అక్షరం న్యూస్ -:
శుక్రవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా లోని బొమ్మలరామారం మండలం మరియు తుర్కపల్లి మండలం పరిధిలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల పెళ్లిళ్లకు బీర్ల ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు.'ఆడపిల్ల పెళ్లి ప్రతి కుటుంబానికి ఒక పెద్ద బాధ్యత. అలాంటి సమయంలో వారికి తోడుగా నిలిచి ఆర్థిక సహాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. ప్రజల సంతోషంలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉంది" అని తెలిపారు.

## బొమ్మలరామారంలో డి.సి.సీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుక



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 8 / అక్షరం న్యూస్ -:
: తెలంగాణ రాష్ట్ర మాజీ టాస్కబ్ వైస్ చైర్మన్ మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా డి.సి.సీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రోజు బొమ్మలరామారం మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులగొని వెంకటేష్ గౌడ్ , సింగిల్ విండోచైర్మన్ గుదే బాలనరసింహ, సర్పంచ్లు కట్ట ఉమా శ్రీకాంత్ గౌడ్ , పెద్దిరెడ్డి మల్లారెడ్డి, కృష్ణా నాయక్, ఉప సర్పంచ్ జంగయ్య , మాజీ చైర్మన్ సింగల్ విండో డైరెక్టర్లు , మాజీ సర్పంచులు , వార్డు మెంబర్లు బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## స్వర్గరథం వాహనంపై వివాదం

- **సోషల్ మీడియాలో అవమానించారంటూ సర్పంచ్ ఫిర్యాదు.**

హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 08 /అక్షరం న్యూస్ -:
హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదుపై ముల్కనూర్ పోలీసులు విచారణ చేపట్టారు.
పోలీసుల వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన రచ్చ రాజేష్, చిలువేరు మధు అనే వ్యక్తులు స్వర్గరథం వాహనానికి సంబంధించిన విషయంపై సర్పంచ్ అజయ్ కుమార్‌ను దుర్భాషలాడడంతో పాటు సోషల్ మీడియాలో అవమానకర వ్యాఖ్యలు చేసి అగౌరవపరిచినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు సర్పంచ్ ఇచ్చిన దరఖాస్తును స్వీకరించిన పోలీసులు కేసు అంశాన్ని పరిశీలిస్తూ విచారణ కొనసాగిస్తున్నారు.
గ్రామంలో నెలకొన్న ఈ వివాదంపై పూర్తి వివరాలు సేకరిస్తున్నామని సోషల్ మీడియాలో ప్రచారమైన పోస్టులను కూడా పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

- **తెలంగాణ రైతు సంఘం ఆలేరు మండల కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య , గణేష్ .**

యాదాద్రి భువనగిరి జిల్లా/ యాదగిరిగుట్ట : మే 8 / అక్షరం న్యూస్ - :
ఐకెపి, పి.ఏసీ.ఎస్ , ఎఫ్.సి.ఐ ధాన్యం కొనుగోలను ప్రభుత్వం వెంటనే వేగవంతం పెంచాలని తెలంగాణ రైతు సంఘం ఆలేరు మండల కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య , మండల అధ్యక్షుడు గణేష్ డిమాండ్ చేశారు. మరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జరుగుతున్న జ్ఞాపకానికి నిరసనగా శుక్రవారం ఆలేరు మార్కెట్ యార్డ్ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సూదగాలి రాజయ్య మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రైతులు ఐ.కే.పి,పి.సి.ఎస్, ఎఫ్.సి.ఐ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యంతో పడిగాపులు గడుపుతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో మిన్నర్లు తూకం వేసి సమయంలో ఏ గ్రేట్ ధాన్యంగా స్వీకరించి నీళ్లను తరలించిన తర్వాత బి గ్రేడ్గా చూపిస్తూ రైతులను లక్షల రూపాయలు మేర దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ దోపిడీని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ లో రైతులకు కనీస సంక్రాన్ని కూడా కల్పించడం లేదని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ధాన్యం ఆరబెట్టేదుకు టాపిన్లు ఏర్పాటు చేయాలని , కల్లాలను సిమెంట్తో నిర్మించాలని, తాగునీటి వసతి కల్పించాలని కోరారు. ఎండ తీవ్రత గురించి రైతులను రక్షించేందుకు తాత్కాలిక క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వర్షాల సమయంలో మీరు నిల్వ కాకుండా కాలువలు, చెట్లకు దోనులు ఏర్పాటు చేయాలని కోరారు. లారీలను త్వరితగతిన పంపించి ధాన్యాన్ని వెంటనే తరలించాలి. మే నెల 15 లోపు పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే తూకం వేసేటప్పుడు గ్రేడ్ ధాన్యాన్ని అదే గ్రేడ్గా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దూపటి వెంకటేష్, మురిగాడి రమేష్, కొన్ని సంఘం నాయకులు జూకంటి పౌల్, సంఘీ రాజు, మల్లేశం, గ్యార అశోక్, సిద్ధులు , నంగులూరి మల్లేశ, ఏసి రెడ్డి మనమ్మ, సింగిరెడ్డి అండా లు , గజ్జల రాజమణి, భాగ్యమ్మ, సునీత, అనిత, లలిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు...



## ముస్తఫాపూర్ గ్రామపంచాయతీలో డీఎల్పీఓ విచారణ



హన్మకొండ జిల్లా/ భీమదేవరపల్లి/మే 08/అక్షరం న్యూస్ -:
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం డీఎల్పీఓ గంగాభవాని ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. వార్డు సభ్యులు, గ్రామస్తులు ప్రజావాణిలో సమర్పించిన ఫిర్యాదులపై గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సుదీర్ఘంగా విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భర్త గ్రామపంచాయతీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని డీఎల్పీఓ స్పష్టం చేశారు.గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అలాగే 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఆదేశించారు.ఈ విచారణలో ఎంపీఓ నాగరాజు, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ లో మంత్రిపొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 08 / అక్షరం న్యూస్ -:
రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రి జన్మదినాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా బీసీ సంక్షేమం,రవాణా శాఖ అభివృద్ధికి మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు.మంత్రి మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలుకాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 08 / అక్షరం న్యూస్ -:
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను శుక్రవారం వంగర గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి టపాకాయలు పేల్చుతూ సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ గజ్జల సృజన రమేష్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం సేవలందిస్తూ బీసీ సంక్షేమం, రవాణా శాఖల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మరింత సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లాల రమేష్,వార్డ్ సభ్యుడు శ్రీరామోజు మొండయ్య, నాయకులు మహేష్ రెడ్డి,గజ్జల రమేష్, రామారావు,మైసయ్య, చంద్రారెడ్డి,గజ్జల రాజయ్య,ఉల్లాల రాజమౌళి,ఉల్లాల తిరుపతి, గజ్జల సంజీవ్, కాల్వ నరేష్, రోడ్డ అజయ్,నల్లగోని రమేష్, మంచాల చంద్రమౌళి, అల్తాఫ్, గంట్యాల మోహన్, సదానందం, కాల్వ సంపత్, నాగయ్య, గుండాల శంకర్, మహిళా నాయకురాళ్లు అమల, సంధ్యారాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 10 డిమాండ్లతో బీసీ ఐక్యవేదిక ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ



శేరీలింగంపల్లి అక్షరం ప్రతినిధి మే 8:
మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి తెలంగాణ పర్యటనకు వస్తున్న నరేంద్ర మోడీ కి 10 డిమాండ్లతో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆధ్వర్యంలో బహిరంగ లేఖ రాయడం జరిగింది.
డిమాండ్స్:
చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి. తెలంగాణలో 42% రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలి. జనగణనలో కులగణనను చేర్చి లెక్కించాలి. బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. బీసీ రక్షణ చట్టం చేయాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ పునఃసమీక్షించాలి. రోహిణి కమిషన్ అమలుచేయాలి. ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి, క్రిమిలేయర్ రద్దుచేయాలి. ఉన్నత న్యాయస్థానాల్లో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలి. ఈ సమావేశంలో తదితరులు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరం



చిగురుమామిడి/09, అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో కార్యక్రమంలో భాగంగా రైతు వారఉత్సవాల లో భాగంగా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ తరపున ఇందుర్తి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ తో కలిసి పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ లింగారెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా 38 పశువులని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అలాగే కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడలని ప్రదర్శన చేయడం జరిగింది. గడ్డి విత్తనాల పంపిణీ 25 కిలోలు, 36 కిలోల మినరల్ మిక్సర్ పంపిణీ చేయడం జరిగింది. వేసవిలో పశు సంరక్షణ సూచనలు రైతులకు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు సహాయ సంచాలకులు డాక్టర్ ఏ వినోద్ కుమార్, ఉప సర్పంచ్ చింత పూల అనిల్ మరియు పశువైద్య అధికారులు డాక్టర్ సాంబ రావు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు మరియు వెటర్నరీ లైఫ్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సత్యం,గోపాలమిత్రాలు కుమారస్వామి మరియు సంపత్, రాజేశం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ స్థలం కేటాయించాలని తహసిల్దార్ కు వినతిపత్రం



ఓదెల/ పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రం పరిధిలో గల సర్వేనెంబర్ 462.లో దాదాపు 1.19 గుంటల భూమి ఉన్నదని దాన్ని వెంటనే హద్దులు నిర్ణయించి మార్కెట్ యార్డ్ కు కేటాయించాలని తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చిన సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ ఈ సందర్భంగాసర్పంచ్ సతీష్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ కు స్థలం లేక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని ఎక్కువ శాతం రైతులు స్థలాలు లేక ప్రధాన రహదారుల వెంట పోస్తున్నారని దానివలన అనేక సమస్యలు ఎదురవుతున్నాయని చాలా వరకు వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలా రైతులకు ఇబ్బంది కాకుండా ప్రయాణికులకు కూడా ఇబ్బంది కలగకుండా రైతులు దాన్యం పోసుకోవడానికి మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు కనుక చేస్తే సమస్య పరిష్కారం అయితదని లేకుంటే చాలామంది రైతులు ప్రధాన రహదారుల వెంట విపరీతంగా ధాన్యాలు కుప్పలు పొయ్యడం వల్ల ప్రయాణికులు అవస్థ పడుతున్నారని అదే కాకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఆ ప్రాంతంలో ధాన్యం పోసిన రైతులపై కేసులు కూడా అవుతున్నాయని వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని తప్పకుండా వెంటనే స్థలాన్ని కేటాయించాలని కోరడం జరిగిందని చెప్పారు దీనికి తహసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు అదే కాకుండా ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్కు మూడు గంటల భూమి కూడా ఇవ్వాలని కోరడం జరిగిందని దానికి కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు

## ఖమ్మం జిల్లా సంబద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) ఛైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ....

- **పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మార్యపూర్వకంగా కలిసి**

**శుభాకాంక్షలు తెలియజేస్తున్న..**

- **20వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండ్రు శ్యాంబాబు**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 8 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా సంబద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) ఛైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మార్యపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన వైరా మున్సిపాలిటీ 20 వ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండ్రు శ్యామ్ బాబు, పువ్వాళ్ళ రాము, వంకుడోతూ భిక్యా, షేక్ రహీమ్ (పండు), గూగులోత్ దుర్గా, పృధ్వీ , షేక్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు..

# మసగబారుతున్న నిఘా నేత్రాలు

- **వంద మంది పోలీసులకు సమానమన్న సీసీ కెమెరాలు... ఇప్పుడు కేవలం అలంకారమా...?**
- **ఎల్కతుర్తి--కొత్తపల్లి రహదారిపై వరుస ప్రమాదాలు...**
- **చూస్తూనే ఉన్న పోలీస్ యంత్రాంగం... పట్టించుకోని అధికారులు...ప్రజల ప్రాణాలతో చెలగాటమా...?**

హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 08 / అక్షరం న్యూస్ –:

హనుమకొండ, సిద్దిపేట నాలుగు లైన్ల రహదారి పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఎల్కతుర్తి నుంచి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి వరకు ముఖ్యంగా మంగళపల్లి, ముల్కనూర్ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ వందల సంఖ్యలో మొరం, ఇసుక, కంకర లారీల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయి. నియంత్రణ లేకుండా అతివేగంతో దూసుకెళ్తున్న భారీ వాహనాల కారణంగా గత ఆరు నెలల్లో 20 మందికిపైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయినా సంబంధిత అధికారుల్లో మాత్రం చలనం కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అంటూ కోట్ల రూపాయలు వెచ్చించి ముల్కనూర్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు ప్రస్తుతం నిర్వీర్యంగా మారాయని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రమాదాలు ప్రధాన రహదారిపైనే జరుగుతున్నప్పటికీ అతివేగంగా వెళ్తున్న లారీల దృశ్యాలు కెమెరాల్లో నమోదుకాకపోవడంతోబాధ్యులు సులభంగా తప్పించుకుంటున్నార ని ప్రజలుఆరోపిస్తున్నారు.

### అక్రమ మట్టి దందాకు అండగా వ్యవస్థ..?

స్థానికుల ఆరోపణల ప్రకారం.కొందరు అక్రమ వ్యాపారులు కేవలం 10 శాతం మట్టి తవ్వకాలకే అనుమతులు తీసుకుని మిగిలిన 90 శాతం అక్రమంగా తరలిస్తున్నారని చెబుతున్నారు.ఈ వ్యవహారంలో కొందరు స్థానిక అధికారుల సహకారం కూడా ఉందని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.



భారీ లోడ్లతో వెళ్లే లారీలు గ్రామాల మధ్యలోనే అతివేగంగా దూసుకెళ్తుండడంతో ప్రజలు రోడ్డెక్కాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పమాదాలు జరుగుతున్నా... టిప్పర్లకు అడ్డు లేదా?

రోజూ ప్రమాదాలు జరుగుతున్నా అతివేగ వాహనాలపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే ప్రమాదాలకు కారణమైన వాహనాలను సులభంగా గుర్తించవచ్చని అయితే అవి పనిచేయకపోవడం వెనుక అసలు కారణం అధికారుల నిర్లక్ష్యం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిఘా వ్యవస్థ మౌనమా...లేక మరణాలకు మార్గమా?

ప్రమాదాలు పెరుగుతున్నా ట్రాఫిక్ నియంత్రణ లేదు...

### రాత్రివేళల్లో తనిఖీలు లేవు...

అక్రమ రవాణాపై కఠిన చర్యలు కనిపించడం లేదు...

దీంతో నిఘా నేత్రాలు మసగబారాయా...లేక అధికారులు మౌనం వహిస్తున్నారా?అన్న చర్చ ప్రజల్లో మొదలైంది.

### ఇప్పటికైనా అధికారులు మేల్కొంటారా?

ఎల్కతుర్తి,ముల్కనూర్ రహదారిపై పనిచేయని సీసీ కెమెరాలను వెంటనే పునరుద్ధరించి. అతివేగ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ మట్టి రవాణాపై ఉక్కుపాదం మోపకపోతే మరిన్ని ప్రాణాలు బలికావడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

### ప్రజల ప్రాణాల కంటే అక్రమ దందాలకే ప్రాధాన్యమా?

లేక ఇకనైనా పోలీస్ యంత్రాంగం మేల్కొని చర్యలు తీసుకుంటుందా?

అన్నది ఇప్పుడు స్థానిక ప్రజల ప్రశ్న.

# యశోద ఆసుపత్రిలో 'హైపర్ సైట్' విప్లవం

- **క్యాన్సర్ చికిత్సలో సరికొత్త మైలురాయి.**
- **యశోద ఆసుపత్రి ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ సందీప్ కుమార్ తుల.**

పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 08/ అక్షరం న్యూస్ –:

క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా వైద్య రంగంలో వస్తున్న అధునాతన మార్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ సందీప్ కుమార్ తుల పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలు, అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సా విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఒకప్పుడు క్యాన్సర్ అంటే మరణశాసనంగా భావించేవారని, కానీ నేడు అందుబాటులోకి వచ్చిన సాంకేతికతతో నాలుగో దశలో ఉన్న రోగులు కూడా ఏళ్ల తరబడి సాధారణ జీవితాన్ని గడుపుతున్నారని ఆయన భరోసా ఇచ్చారు. యశోద ఆసుపత్రిలో నూతనంగా ప్రవేశపెట్టిన హైపర్ సైట్ అడ్వాన్స్‌డ్ రేడియేషన్ మెషిన్ గురించి వివరిస్తూ. ఈ పరికరం ద్వారా ట్యూమర్‌ను అత్యంత ఖచ్చితత్వంతో గుర్తించవచ్చని తెలిపారు. దీనివల్ల రేడియేషన్ ప్రభావం పక్కన ఉన్న గుండె, ఊపిరితిత్తుల వంటి సున్నితమైన భాగాలపై పడకుండా కేవలం క్యాన్సర్ కణతులపైనే చికిత్స అందించవచ్చని వివరించారు. క్యాన్సర్ అనేది కేవలం ఒకే వ్యాధి కాదని,ఇది సుమారు 100కు పైగా రకాలుగా విభజించబడిన వ్యాధుల సమూహమని డాక్టర్ సందీప్ తెలిపారు.



ముఖ్యంగా రొమ్ము, ఊపిరితిత్తులు, కాలేయం, జీర్ణాశయం, గర్భాశయ ముఖద్వారం, ప్రోస్టేట్, బ్లడ్, స్కిన్ క్యాన్సర్లు అధికంగా నమోదవుతున్నాయని వివరించారు. శరీరంలో నోటి పూత, గొంతు నొప్పి, జీర్ణ ప్రక్రియలో మార్పులు రెండు వారాలకు మించి తగ్గని లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పైల్స్ వంటి సాధారణ సమస్యలుగా భావించి 60 శాతం మంది క్యాన్సర్‌ను చివరి దశ వరకు తీసుకెళ్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కాలంలో ఆహారపు అలవాట్లు,పని ఒత్తిడి క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని ఆయన హెచ్చరించారు. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటంతో పాటు హోటళ్లలో వాడిన నూనెనే మళ్ళీ వాడటం, ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల ముప్పు పెరుగుతోందని తెలిపారు. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని సూచించారు. యశోద ఆసుపత్రిలో నూతనంగా ప్రవేశపెట్టిన హైపర్ సైట్ అడ్వాన్స్‌డ్ రేడియేషన్ మెషిన్ ద్వారా క్యాన్సర్ సోకిన వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్సను అందిస్తూ క్యాన్సర్ నుండి విముక్తి కల్పిస్తున్నామని, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో వ్యాధి స్టేజిని నిర్ధారించుకొని మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. అనంతరం పాత్రికేయులు అడిగిన పలు ప్రశ్నలకు డాక్టర్ సందీప్ తుల వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

## చీడ పీడలను తట్టుకునే రకాలు మాత్రమే సాగు

# చేయాలి రైతు వారోత్సవాలు వ్యవసాయ అధికారులు

ఓదెల/ పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్)

చీడపీడలను తట్టుకునే రకాలు మాత్రమే సాగు చేయాలని రామగిరి కిల్లా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న అన్నారు ఈ సందర్భంగా ఓదెల

మండల కేంద్రం లోని రైతు వేదిక లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రామగిరి ఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సాగు లో తీసుకోవాల్సిన మెలకువలు రైతులు పాటించాలని అన్నారు. రైతు సోదరులు వేసవి దుక్కులు చేసుకోవాలన్నారు. తద్వారా చీడపీడలు వ్యాప్తి చేసే కోశస్త దశలు ఎండకు బయటపడి చనిపోతాయి అన్నారు. వేసవి లో ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకోవాలి అన్నారు. తద్వారా ఎరువుల సమగ్ర యాజమాన్యం చూసుకోవచ్చు అన్నారు. అధిక దిగుబడులు ఇచ్చే, చీడపీడలను తట్టుకునే రకాల ను సాగు చేయాలన్నారు.



చీడపీడలు సోకినపుడు మొక్క మొదటి దశల్లో అధిక మోతాదు కలిగిన పురుగు మందులు పిచికారి చేయకుండా, సాధారణ బేసిక్ రసాయనాలను పిచికారి చేయాలన్నారు. డిమాండ్ ఉన్న సన్న రకాలు సాగు చేయాలన్నారు.

మేలైన రకాలు వ్యవసాయ సమాచారం కొరకు కె వి కె రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తలను సంప్రదించాలి అన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్, అబ్బిడిపల్లి సర్పంచ్ నరసింహారెడ్డి, ఏఈఓ లు హరీష్, కిరణ్, రాకేష్, హార్టికల్చర్ ఫీల్డ్ అధికారి అరవింద్, తోపాటు రైతులు పాల్గొన్నారు

## ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ కింద తీసుకొని రైతులను దగా చేస్తున్నారు గంట రాములు



ఓదెల /పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్)

గ్రేడ్ వన్ ధాన్యాన్ని కామన్ కింద తీసుకొని రైతును దగా చేస్తున్నారు 4. 650 పెట్టాల్సిన ధాన్యాన్ని 41 కిలో 200 గ్రాములు పెట్టి రైతును నష్టం చేస్తున్నారని మాజీ జడ్పిటిసి గంట రాములు ఆరోపించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోనిఐకెపి , సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మరియు మక్కలు కొనుగోలు కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా. గంట రాములు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ సంబంధించిన రకాలను కూడా బి గ్రేడ్ లో పంపుచున్నారు అలాగే 40 కేజీల 650 గ్రాములు వేయాల్సిన తూకం 41 కేజీ 200 గ్రాములు తూకం వేస్తున్నారు దీని వలన రైతులు క్వింటాల్కి దాదాపు 50 రూపాయల వరకు నష్టపోతున్నారు అలాగే మక్కలు కొనుగోలు కేంద్రాలలో ఎకరాకి 25 క్వింటాల్పరిమితిని ఎత్తివేసి 35 క్వింటాల్ వరకు చేసుకుంటూ ధాన్య మాదిరిగానే కౌలు రైతు ఇచ్చుకుంటూ వేలిముద్ర లేకుండా ఓటీపీ ద్వారా కొనుగోలు చేయాలని , సంబంధిత అధికారులను కోరారు అలాగే ఎల్లినినో తోటి వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నందున తొందరగా తూకం వేసి ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏఎంసీ మాజీ మార్కెట్ డైరెక్టర్ బోడకుంట నరేష్ గోపురపల్లి సర్పంచ్ రవీందర్ బిఆర్ఎస్ ఓదెల గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ రైతు సమన్వయ సమితి కన్వీనర్ బోడకుంట మహేందర్ మాజీ ఉప సర్పంచ్ తీర్థాల కుమార్ గ్రాచర్ల కుమార్ సూత్రాల శ్రావణ్ శ్యామ్ తోపాటు రైతులు పాల్గొన్నారు

## శ్రమశక్తి అవార్డు గ్రహీత పుల్లూరి లక్ష్మణ్ కు అభినందన

- ఘనంగా సత్కరించిన కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 8/ అక్షరం న్యూస్ –:

మే డే సందర్భంగా ప్రతిష్టాత్మకమైన శ్రమశక్తి అవార్డు - 2006 అందుకున్న మందమర్రి పట్టణానికి చెందిన సీనియర్ కార్మిక నాయకులు, డిసిసి ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మన్ ను తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఘనంగా సత్కరించారు. శుక్రవారం షిర్కేలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని లక్ష్మణ్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. సింగరేణి కార్మిక నాయకుడుగా నాలుగు దశాబ్దాలు సింగరేణి కార్మికులకు విశిష్ట సేవలను అందించినందుకుగాను ఈ అవార్డు దక్కడం మనందరికీ గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఐఎన్టీయూసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి సింగరేణి ఉద్యోగుల ఆర్థిక సహాయం



రామగిరి (పెద్దపల్లి జిల్లా ) మే 08 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం రాంనగర్ లో ఉంటున్న చిన్నారి రెవెల్లి భాను శ్రీ(6) అనే చిన్నారి వైద్య ఖర్చులకు సింగరేణి ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ఉద్యోగులు శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని సంజీవినీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ చిన్నారికి రూ.46,500 ల చెక్కును అందించారు. ఓసీపీ-3 ఎస్‌డడి సెక్షన్ కు చెందిన ఆర్జీ-2 డివిజన్ ఎస్సీఎ ఎస్టీ సంఘము ఉపాధ్యక్షులు శనిగరపు పోచయ్య, నాగపల్లి గ్రామానికి చెందిన మట్ట కనికేష్, సంటి రాజేష్, అరే. శ్రీనివాస్,పోలు నాగరాజు, కలవేన వెంకటేష్ లు కలిసి ఈ డబ్బులు జమ చేశారు. గత నెలలో గోడకూలి ఈ చిన్నారికి కాలు నుజ్జు నుజ్జు అయిన విషయం విధితమే. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు ఆధ్వర్యంలో స్థానిక వార్డు సభ్యులు అల్లి రమేష్ బత్తిని ప్రశాంత్ పున్నం మనితేజాలు దాతల సహకారంతో కాలు ఆపరేషన్ కు రూ.1.20 లక్షలు అందించిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి ఉద్యోగులు కూడా తమ సహకారం అందిస్తామని ముందుకు రావడం సంతోషకరమని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రెండో విడత ఆపరేషన్ కొరకు ఈ నిధులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారపల్లి ఈశ్వరి, సీ.ఆర్.పి మట్ట మమత, వార్డ్ సభ్యులు అల్లి రమేష్, స్థానిక నాయకులు ఒర్రె సురేష్ పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

- మంత్రి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

చిగురుమామిడి/ మే 08, అక్షరం న్యూస్

తెలంగాణా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోనీ అన్ని గ్రామాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు రవీందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ యువ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయుష్మాన్ బ్లడ్ బ్యాంకు వారు రక్తదాతల నుండి 35 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా సేకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతూ, నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు అందించేందుకు భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి , మాజీ జెడ్పిటిసి, డీసీసీ ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, డిసిసి కార్యదర్శి సాంబారిబాబు, జిల్లా నాయకులు చిట్టిమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ, దాసరి ప్రవీణ్ , సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజు, సర్పంచులు గూల్ల రజిత-రాజు, కొంకట మౌనిక, అలువల శంకర్, కాటం సంపత్ రెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, బోయిని వంశీ, బెజ్జంకి అంజయ్య, జిల్లెళ్ల రమేష్, పూదరి వేణు, శిరవేణి సంపత్, పోటు మల్లా రెడ్డి, విష్ణమా ఛారి, దొబ్బల బాబు, గుజ్జుల రాజు, పిల్లి తిరుపతి, పెసరి శ్రీనివాస్, భగవాన్ ప్రసాద్, శ్రీమూర్తి రమేష్, కవ్వంపెల్లి సంజీవ్, గాదెపాక సునీల్ , మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, దోమ నరసింహా రెడ్డి, చొప్పదండి సాయి కుమార్, ముద్రవేణి కుమార్, సులుగురి సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ , విష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.





### ఇందుర్తిలో మంత్రి జన్మదిన వేడుకలు

చిగురు మామిడి మండలం లోని ఇందుర్తి గ్రామంలో సర్పంచ్ చింతపూల నరేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్శరాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ సభ్యులు అందె సురేష్, కొడకండ్ల సాంబమూర్తి, బండోజు రాజేందర్, చిట్యాల బాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, శీను, బాలయ్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నో బిహారి నో బహారి .. స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

- నా చివరి శ్వాస వరకు మీకు అండగా ఉంటాను
- ఆర్ ఎఫ్ సి ఎల్ గేట్ మీటింగ్లో ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఆర్ఎఫ్‌సీఎల్ గేట్ వద్ద కొనసాగుతున్న కార్మికుల సమ్మెలో శుక్రవారం సాయంత్రం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కాంట్రాక్ట్ కార్మికులను కలిశారు. సమ్మెకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మికులకు రావాల్సిన హక్కులు మరియు సరైన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.“మీరు అందరూ నా కుటుంబ సభ్యులు. మీకు ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటాను. స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా బయటివారిని తీసుకురావడం సరైంది కాదు” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఓసిపి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు కోసం గతంలో చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తూ, కార్మికుల కోసం తాను ఎప్పుడూ ముందుంటానన్నారు.ఆర్ఎఫ్‌సీఎల్ రైతులకు ఎంతో కీలకమైన సంస్థ అని, రైతులకు యూరియా సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సీఎం మరియు డిప్యూటీ సీఎం సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.మంత్రి శ్రీధర్ బాబుతో ఈ సమస్యపై చర్చిస్తామని, కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. “ఈ సమస్య రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కరిస్తామని అన్నారు.వీర్లపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విషయంలో గత నాయకులు ప్రజలను మోసం చేశారని విమర్శించిన ఎమ్మెల్యే, “నా తల్లి సాక్షిగా చివరి శ్వాస వరకు ప్రజల కోసం పని చేస్తాను” అంటూ భావోద్వేగంగా మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఫోన్ ద్వారా కార్మికులతో మాట్లాడుతూ..లి సమస్య పరిష్కారానికి అధికారులతో త్వరలో చర్చలు జరుపుతామని తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ వంటి కీలక ప్రాజెక్టులో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని, బయటి వారిని నియమించడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని కార్మికులు తెలిపారు.కార్మికులు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఈ గేట్ మీటింగ్లో నగర మేయర్ మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు నెలకండి రాము, కార్పొరేటర్ ఆసిఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనాల నివారణపై పోలీసుల ప్రత్యేక దృష్టి

- బంగారం వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి.
- బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 8/ అక్షరం న్యూస్ –:

దొంగతనంలో నివారణకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మందమర్రిలోని ఇల్లందు క్లబ్‌లో బెల్లంపల్లి సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు,ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ షాపులు,లాడ్జిల మేనేజర్లు, యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే నేరుగా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. నేరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులకు లాడ్జిల్లో గదులు కేటాయించే సమయంలో,వారి ఆధార్ కాం ్ ్ తో అనుసంధానమైన ఫోన్ నంబర్లను పరిశీలించిన అనంతరం వే గదులు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఇటీవల వం ్ ి న్ దొంగతనాలు జరుగుతున్నాయని, దొంగలు బంగారాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. బ్యాంకులు, ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలు, ఆభరణాల వ్యాపారులు తమ భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని అన్నారు. ఫైర్ సైరన్‌లను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తులను భద్రతా సిబ్బందిగా నియమిస్తే పూర్తి స్థాయి భద్రత కల్పించవచ్చని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేర సంఘటనలు జరిగిన తర్వాత ఫిర్యాదు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రాంతాన్ని నేరరహితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మందమర్రి సీఐ పర్స రమేష్, బెల్లంపల్లి ఎస్.ఐ లు,బ్యాంకు మేనేజర్లు,గోల్డ్ షాప్ యజమానులు,లాడ్జ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



## పేదలపై ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి అమలు

- కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ.
- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 8/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందమర్రి మండలం మరియు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేడు తిరుమలాయపాలెంలో ప్రజా దర్బార్..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 8 (అక్షరం న్యూస్)

తిరుమలాయపాలెం :పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' శనివారం మండల కేంద్రంలో జరగనుంది. మధ్యాహ్నం 3:00 గంటల నుంచి తిరుమలాయపాలెం క్లస్టర్ పరిధిలోని ప్రజల వినతులు స్వీకరించేందుకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అధికారులు ఏర్పాట్లు చేశారు.సమస్యల పరిష్కారానికి కృషి : భూ సంబంధిత అంశాలు, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, గృహజ్యోతి పథకం వంటి వివిధ ప్రజా సమస్యలపై వచ్చే దరఖాస్తులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండి, అర్హత ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు.హాజరుకావాల్సిన గ్రామాలు .. ఈ ప్రజా దర్బార్‌కు తిరుమలాయపాలెం క్లస్టర్ పరిధిలోని తిరుమలాయపాలెం, బాలాజీనగర్ తండా, వెదుళ్ళచెర్వు, కేశవాపురం, పిండిప్రోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తాళ్ళచెరువు, తిమ్మక్కపేట, అజ్మీరతండా, దమ్మాయిగూడెం, తెట్టెలపాడు,తిప్పారెడ్డిగూడెం, పడమటితండా, హైదర్సాయిపేట 15 గ్రామాలకు చెందిన ప్రజలు హాజరు కావాలని అధికారులు సూచించారు.సద్వినియోగం చేసుకోవాలి .. క్లస్టర్ పరిధిలోని ప్రజలు తమ సమస్యల దరఖాస్తులతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

## ఆధునీకరించిన కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారభించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 8 (అక్షరం న్యూస్)

ఆధునీకరించిన కల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.శుక్రవారం సత్తుపల్లి కి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ముందుగా ఏసీపీ వసుంధర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల సత్తుపల్లిలో ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో ఏసీపీ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఏసీపీ కార్యాలయాల ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం, కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ నేరాల కట్టడికి మరింత కృషి... రోడ్డు ప్రమాదాల నిర్మూలన, మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు చెప్పట్టినట్లు వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్ ) రామానుజం, ఇన్స్పెక్టర్ శ్రీహరి, సిఐ ముత్తులింగం, కల్లూరు డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే8 ( అక్షరం న్యూస్)

ఖమ్మం: నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ కుటుంబ సభ్యులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జావీద్ నివాసానికి చేరుకున్న ఎంపీ, అక్కడ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జావీద్ కుమార్తెలు షెహలా జావీద్, మదిహలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. మహమ్మద్ జావీద్‌తో తనకు ఎంతో కాలంగా సన్నిహిత, వ్యక్తిగత అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిరంతరం శ్రమించిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ



బలోపేతానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, జావీద్ మరణం పార్టీకి, నగరానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, డీసీసీ సెక్రటరీ ముక్రం అలీ ఖాన్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ ప్రాజెక్ట్..

## సమర్థ నిర్వహణతో జిల్లా ఆదర్శంగా నిలవాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.
- మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి..
- పాల ఉత్పత్తిని పెంచి, ఇందిరా మహిళా డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి...
- ఎర్రుపాలెం మండలం రాజుపాలెంలో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని తనిఖీ చేసి,
- ఇందిరా మహిళా డెయిరీ పరిశీలించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 8 (అక్షరం న్యూస్)

ఎర్రుపాలెం : లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. సౌర విద్యుత్ ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని కలియతిరుగుతూ పరిశీలించారు. ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు అధికారుల వివరించారు. ఖమ్మం జిల్లా మహిళ సమైక్య సభ్యురాలకు ప్లాంట్ నిర్వాహణ, ఆదాయం, వ్యయం, ఋణం తీర్చడం, పొదుపు, ఇతర మహిళాలకు ఉపాది అదాయం కల్పించడం పై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే త్వరలో ప్రారంభించుకొనే పవర్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన



మహిళ సంఘాలకు కల్పించాలని సూచించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. సమైక్యలకు ఆదాయ మార్గం ప్రత్యేక దృష్టి పెట్టి సోలార్ ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చులో బ్యాంక్ ఋణ సౌకర్యం కల్పిస్తూ ఇందులో సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు లోన్ నిర్వహణ ఉంటుందని, ఋణం తీరిన తర్వాత నుండి మహిళా సమైక్య సభ్యులకు ఆదాయం వస్తుందని తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యలు పదిమందికి ఉపాధి, ఆదాయం కల్పిస్తూ, నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఆనతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. పాల సేకరించే విధానం, నాణ్యత ప్రమాణాల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు..ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఎర్రుపాలెం తహసీల్దారు ఉషాశారద, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- ఖురేషి (స్లాటర్ హౌస్ నిర్వాహకులు)లతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సమావేశం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బక్రీద్ పండుగ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ,అక్రమ పశువుల రవాణా నియంత్రణ,ప్రభుత్వ నిబంధనల అమలుపై ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఖురేషి (స్లాటర్ హౌస్ నిర్వాహకులు)లతో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. పశువుల కొనుగోలు, రవాణా,వధ ప్రక్రియల్లో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు,కోర్టు మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

రవాణా సమయంలో జంతువులకు సరైన సంరక్షణ కల్పిస్తూ మానవత్వంతో వ్యవహరించాలని, వాహనాల్లో అధిక సంఖ్యలో పశువులను ఎక్కించరాదని సూచించారు.

తనిఖీల సమయంలో పోలీస్, వెటర్నరీ మరియు రవాణా శాఖ అధికారులకు సహకరించాలని తెలిపారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు




లేకుండా నకిలీ లేదా చెల్లని వెటర్నరీ సర్టిఫికెట్లు ఉపయోగించరాదని హెచ్చరించారు.

అనుమతి లేని ప్రదేశాల్లో జంతువుల వధ,బహిరంగ ప్రదేశాల్లో మాంసం విక్రయాలు,ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరించడం, సోషల్ మీడియాలో మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు,వీడియోలు, ఫోటోలు షేర్ చేయడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.అక్రమంగా పశువుల రవాణా,నిషేధిత జంతువుల వధ, అనుమతులు లేకుండా స్లాటర్ హౌస్ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్టులు, అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని కమిషనర్ పేర్కొన్నారు.పండుగ సమయంలో ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సామరస్య వాతావరణం నెలకొనేలా వ్యవహరించాలని ఖురేషి నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రత,పారిశుద్ధ్య ప్రమాణాలు పాటించడంతో పాటు వ్యర్థాలను సరైన విధంగా నిర్వహించాలని ఆదేశించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలను ఉపేక్షించబోమని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కే.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, బెల్లంపల్లి రూరల్ ఇన్‌స్పెక్టర్ హనూక్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్,ఎస్ఐలు తదితరులు,స్లాటర్ హౌస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యతోనే సమాజ అభివృద్ధి

- లయన్స్ క్లబ్ నాయకులు
- రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన నవ్యశ్రీకి ఘన సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 08 అక్షరం న్యూస్:

ఆడపిల్లల విద్యతోనే సమాజ అభివృద్ధి చెందుతుంది అని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డిఅన్నారు. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన వేముల వెంకన్న -- సువర్ణ దంపతుల కుమార్తె నవ్యశ్రీ తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం గ్రామానికి గర్వకారణమని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులు పేర్కొన్నారు.ఆదిలాబాద్ జిల్లాలోని తెలంగాణ ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న నవ్యశ్రీ ఎంపీసీ విభాగంలో 991 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు పొందింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నవ్యశ్రీకి ఘన సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల చదివితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేటి కాలంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు సాగుతున్నారని, నవ్యశ్రీ సాధించిన విజయం గ్రామంలోని విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ఆడపిల్లల విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్య ద్వారానే వారు ఉన్నత స్థానాలకు చేరుకొని కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురాగలరని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కల్వచర్ల గ్రామ ఉపసర్పంచ్ కస్ప మహేందర్, వార్డు సభ్యులు మల్యాల పద్మ, పల్లెర్ల భాగ్యలక్ష్మి, మల్యాల శారద పాల్గొని నవ్యశ్రీని అభినందించారు. గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# రాజాపూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా ) మే 08 అక్షరం న్యూస్:

రామగుండం-3 ఏరియా ఓసీ-2 విస్తరణలో భాగంగా ఇండ్లు, భూములు కోల్పోతున్న రాజాపూర్ గ్రామ ప్రజల సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.గత నెల 28న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య జిల్లా కలెక్టర్‌కు గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో ఎస్సారెస్పీ కెనాల్‌కు అనుకుని ఉన్న భూములు, ఇండ్లకు తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. టెంపరరీ నెంబర్లు కేటాయించిన ఇండ్లకు కూడా పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే రాజాపూర్ గ్రామ శివారులోని ఆదివారంపేట ప్రాంతంలో 18 ఎకరాలకు గాను 14 ఎకరాలే స్వాధీనం చేసుకున్నారని, మిగిలిన 4 ఎకరాల్లోని ఇండ్లు, భూములను కూడా స్వాధీనం చేసుకొని పరిహారం చెల్లించాలని కోరారు.సింగరేణి బ్లాస్టింగ్‌ల కారణంగా గ్రామంలోని కొన్ని ఇండ్లకు పగుళ్లు ఏర్పడి కూలిపోయే పరిస్థితి నెలకొన్నదని, బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా రాజాపూర్ గ్రామానికి సంబంధించిన కుల, నివాసం, ఆదాయ ధ్రువపత్రాల జారీ నిలిపివేయడంతో గ్రామస్తులు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ అంశాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని ఆర్డీవో, రామగిరి తహసీల్దార్, ఆర్జీ-3 జీఎంకు గ్రామ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# పోరెడ్డిపల్లిలో మదన పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ పరిధిలోని ఎలకలపల్లి, లక్ష్మీపురం గేట్ శివారులో ఉన్న న్యూ పోరెడ్డిపల్లి గ్రామంలోని మదన పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయం శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్థులు తెలియజేయడంతో, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ఆలయ పునర్నిర్మాణ పనుల కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాన్ని అన్ని సౌకర్యాలతో పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు స్థానిక నాయకులు కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఏబీసీ రెడ్డి, కొక్కిరాల శ్రీనివాసరావు, డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప్ సతీష్, సర్పంచ్ ఎరుకల అంజిబాబు, కార్పొరేటర్ కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, చుక్కల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిట్టాబోయిన రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ రమ శ్యామ్ గౌడ్, వార్డు సభ్యుడు మేకల సతీష్, దెబ్బట మల్లేష్, ఇమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం అన్న కుమారుడి వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరైన రామగుండం ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సీఎం అన్న తిరుమల్ రెడ్డి కుమారుడి వివాహ నిశ్చితార్థ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి లిరామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్, సతీమణి మనాలి ఠాకూర్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు పలువురు హాజరయ్యారు.

# మే డే స్ఫూర్తితో 8 గంటల పని దినం రక్షణకై పోరాడండి!:లి సిహెచ్ శైలజ, సీనియర్ అడ్వకేట్

**మేడే వారోత్సవాలు ముగింపు సభలో బహుమతులు ప్రధానంలి**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

140వ మే డే సందర్భంగా మేడే వారోత్సవాలు రామగుండం 1వ డివిజన్, ఇందిరమ్మ కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగాయి. వారం రోజులు కాలనీలోని యువతి, యువకులు, బాల బాలికలకు ఆటల పోటీలు, పాటల పోటీలు, డాన్స్ పోటీలు నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం జరిగిన ముగింపు సభకు సీనియర్ న్యాయవాది మరియు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యురాలు శ్రీమతి సిహెచ్ శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. వాలీబాల్ పోటి లో మనీ టీం మొదటి బహుమతి మరియు జస్వంత్ టీం ద్వితీయ బహుమతి పొందారు. పాటల పోటీలో సహరిన్ గ్రూపు మొదటి బహుమతి, ఎండి సల్మాన్ రెండవ బహుమతి పొందారు డ్యాన్స్ పోటీలలో గ్రూప్ డాన్స్ లో మొదటి బహుమతి జి తేజశ్రీ, ఏ తేజశ్రీ, సిహెచ్ అక్షర, రెండవ బహుమతి మెరుగు సారిక, దేవి శ్రీనందిని, భవ్య శ్రీ పొందారు. డాన్స్ సింగిల్స్ లో బెక్కం ఉదయశ్రీ మొదటి బహుమతి, ఎండి సల్మాన్ రెండవ బహుమతి పొందారు. గాయకుడు సాగర్ చేతుల మీదుగా పాటల పోటీలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి శైలజ గారు మాట్లాడుతూ 140వ మే డే సందర్భంగా వారోత్సవాలు కార్మిక వాడలో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం. మేడే యొక్క విశిష్టత కార్మికులకే కాకుండా కార్మిక కుటుంబాలకు కూడా తెలియాలి. 140 సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని దినం కావాలని చికాగో కార్మికులు చేసిన పోరాటం ఫలితంగా సాధించుకున్న ఈ హక్కు లేబర్ కోడ్ల మూలంగా ఈరోజు ప్రమాదంలో పడనుంది. కార్మికులు మే డే స్ఫూర్తితో కార్మికులు 8గంటల పని దినాన్ని కాపాడుకోవడానికి పోరాటాలు చేయాలని వారు గెలుపు నిచ్చారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఉత్సవాలు నిర్వహించాలని మేడే ఉత్సవ కమిటీని వారు కోరారు. ఈ మేడే వారోత్సవాలు నిర్వహణకు విజయవంతానికి కృషి చేసిన మరియు దాతలకు మేడే వారోత్సవాల నిర్వహణ కమిటీ కోశాధికారి తోట రవీందర్

ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మే డే వారోత్సవాల నిర్వహణ కమిటీ నాయకులు అక్కపాక శంకర్, కే మహిపాల్ రెడ్డి, తోట రవీందర్, ఎన్ బిక్షపతి ఎం రామాచారి, విజయ్, భాస్కర్ గారలతో పాటు యువతి యువకులు బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దాసరి స్వప్న మహేష్ కూతురిని అభినంధించిన మాజీ ఎమ్మెల్యే



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మాజీ ఎమ్మెల్యే, బి. ఆర్. ఎస్. పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 554/600 మార్కులతో ప్రతిభ చాటిన వాసవ్య విద్యాలయం విద్యార్థిని ప్రముఖ సామాజిక సేవకులు దాసరి. స్వప్న మహేష్ కూతురిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఆత్మీయ సత్కారం చేసి స్వీట్లు తినిపించారు. ఆమె తల్లిదండ్రులు బాగా కష్టపడి సామాజిక సేవ రంగములో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారని గుర్తు చేసి,ఆ తరువాత యజ్ఞ శ్రీ భవిష్యత్ లో ఇంకా బాగా చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆమెను ఆశీర్వాదించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మేదులుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కష్టపడాలని సూచించారు.ఆమె తో వారి తాత, అమ్మ ఉన్నారు.

# మే 10న నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు గోదావరిఖనిలో ఆహ్వాన పత్రికల పంపిణీ

- సభ విజయవంతం కోసం విస్తృత ప్రచారం చేపట్టిన బిజెపి



**రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..!**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మే 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి గోదావరిఖని పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలను ప్రత్యక్షంగా కలిసి సభ యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రజాసంక్షేమ కార్యక్రమాలపై సభలో కీలక సందేశాలు ఇవ్వనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. యువత, మహిళలు, కార్మికులు, వ్యాపార వర్గాలు సహా అన్ని వర్గాల ప్రజలు సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మే 10న జరిగే ఈ భారీ బహిరంగ సభ చారిత్రాత్మకంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. గోదావరిఖనిలో ఇప్పటికే సభకు అనుకూల వాతావరణం నెలకొన్నదని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడగొండ నరసయ్య మరియు మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ గుండబోయిన భూమయ్య, కోడూరి రమేష్, అందె రాజ్ కుమార్ చారి, బియ్యాల మహేందర్,వకులభరణం వేణు, ఎల్తూరి రాజయ్య సరిత తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రకదాన శిబిరం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపెల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వరల్డ్ రెడ్ క్రాస్ డే సందర్భంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి రక్తదాన కేంద్రంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది.రామగుండం పరిశ్రమ ప్రాంతంలో పెద్దపెల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గూళ్ళ అంజన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే సేవలో భాగస్వాములు కావడం గొప్ప మానవతా కార్యక్రమమని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించి, సమాజ సేవా కార్యక్రమాల్లో యువతతో పాటు ప్రజలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, రెడ్ క్రాస్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. "సేవే పరమో ధర్మః" అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది.

# టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ?

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతూ పరుగుల వరద పారిస్తున్న ఈ టీనేజ్ సెన్సేషన్ గురించి టీమిండియా వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైభవ్ కేవలం టీ20లకే పరిమితం కాకుండా టెస్టు క్రికెట్ కూడా ఆడాలని, అప్పుడే ఒక ఆటగాడిగా పరిపూర్ణత వస్తుందని పుజారా అభిప్రాయపడ్డారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వంటి అతిపెద్ద లీగ్‌లో వైభవ్ సూర్యవంశీ అదరగొడుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. ప్రస్తుత సీజన్‌లో ఆ జట్టు తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 404 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో భవిష్యత్తు టీమ్ ఇండియా స్టార్‌గా అవతరించాడు. వైభవ్ పెర్ఫార్మెన్స్ చూసి అతడిని వెంటనే టీమిండియా టీ20 జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. అయితే పుజారా మాత్రం వైభవ్ టెస్టు క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నారు. "వైభవ్ టీ20ల్లో అద్భుతంగా ఆడుతున్నాడు, అతడికి త్వరలోనే టీమిండియా పిలుపు వస్తుంది. కానీ టెస్టు క్రికెట్ అనేది ప్రతి యువ ఆటగాడి మనసులో ఉండాలి. ఒక ఆటగాడికి గౌరవం, పట్టుదల, టెక్నిక్ అనేవి టెస్టుల నుంచే వస్తాయి.

# ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు టీయూసీఐ సంపూర్ణ మద్దతు



• కార్మిక హక్కులను హరించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరిక

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆర్ఎఫ్‌సీఎల్‌లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆర్ఏడబ్ల్యూయూ యూనియన్ అధ్యక్షుడు నేలకంటి రాము ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా నాయకత్వం సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కార్మికులకు సంఘీభావం తెలిపింది.

ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, కోశాధికారి ఇనుగాల రాజేశ్వర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను యాజమాన్యం దోపిడీ చేస్తోందని ఆరోపించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఆసుపత్రి సౌకర్యం కల్పించడంతో పాటు ఈపీఎఫ్--ఈఎస్ఐ సహాయ కేంద్రం ఏర్పాటు చేయాలని, కార్మికుల పిల్లలకు విద్యలో ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా పరికరాలు, తాగునీటి సౌకర్యం అందించాలని కోరారు. అలాగే బోనస్‌లు, గ్యాస్ భత్యం పెంపు వంటి డిమాండ్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేధింపుల పేరుతో విధుల నుంచి తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే తిరిగి పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థలో కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. స్థానిక కార్మికులను పక్కనబెట్టి బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కార్మికులతో పనులు చేయిస్తూ సమ్మెను బలహీనపర్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ప్రయత్నాలను కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ నిరసన కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, కోశాధికారి ఇనుగాల రాజేశ్వర్, గౌరవ కార్పొరేటర్లు కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, బెంద్రం రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, ఎలుకలపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీటీమ్ ధ్యేయం : పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

•షీటీమ్, ఏహెచ్‌టీయూ, భరోసా కేంద్రాల పనితీరుపై సమీక్ష



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

మహిళల రక్షణ, భద్రతే షీటీమ్ ప్రధాన ధ్యేయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శుక్రవారం సీపీ కార్యాలయంలో షీటీమ్,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ), భరోసా కేంద్రాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, మహిళలకు షీటీమ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు,ప్రధాన కూడళ్లు,బస్టాండ్ ప్రాంతాల్లో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భరోసా కేంద్రాల్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్,వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలు,బాలికలకు సంబంధించిన కేసులు పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన సమయం నుంచి బాధితులకు అవసరమైన సహాయం అందిస్తూ, వారి మానసిక స్థితి, విద్యా పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. పిల్లల అశ్లీల వీడియోలు, అత్యాచారాలు, సామూహిక అత్యాచారాలకు సంబంధించిన వీడియోలను అప్‌లోడ్ చేయడం లేదా డౌన్‌లోడ్ చేయడం ఐటీ చట్టంలోని సెక్షన్ 67(బి) ప్రకారం నేరమని తెలిపారు. మహిళలు, యువతులు అత్యవసర పరిస్థితుల్లో షీటీమ్ నంబర్లకు లేదా డయల్ 100కు కాల్ చేసి నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ షీటీమ్ : 63039 23700పెద్దపల్లి జోన్ : 87126 59384మంచిర్యాల జోన్ : 87126 59385 ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఇన్‌స్పెక్టర్ భీమేష్, పెద్దపల్లి ఏహెచ్‌టీయూ ఎస్ఐ శైలజ,మంచిర్యాల జోనల్ షీటీమ్ ఇన్‌చార్జ్ మహిళా ఎస్ఐ ఉషారాణి, భరోసా కేంద్రం,షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రి కి ఘనంగా బర్తడే వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి మే 08(అక్షరం న్యూస్)

రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రధాన అనుచరుడు ఎస్పి రాజయ్య గౌడ్ ఆధ్వర్యంలో కొలనురు గ్రామంలో మంత్రి బర్తడే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం దక్షిణ మధ్య రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు వాటర్ బాటిల్స్ బిర్యానీ ప్యాకెట్స్ ను పంపిణీ చేశారు అనంతరం ఎస్పి రాజయ్య గౌడ్ మాట్లాడుతూ బీసీ నేత రాష్ట్ర గౌడ కార్మికుల ముద్దుబిడ్డ పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉంటూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా గౌడ కార్మికులకు మరెన్నో సేవలందిస్తూ మరిన్ని ఉన్నత పదవులు. అలంకరించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లాలని కోరుకుంటూ అదేవిధంగా కొలనూరు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందని ఆ స్వామివారి దయతో మంత్రి కుటుంబ సభ్యులు మంత్రి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉంటూ రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకోవడం జరిగిందని అన్నారు

## భువనేశ్వర్ కుమార్ అరుదైన రికార్డ్

ఐపీఎల్ అంటేనే రికార్డుల అడ్డా. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తన కెరీర్‌లో ఒక మెమరబుల్ మైలురాయిని చేరుకున్నాడు. గురువారం లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో భువీ బరిలోకి దిగడమే ఒక రికార్డుగా మారింది. ఐపీఎల్ హిస్టరీలో ఇప్పటివరకు ఏ ఫాస్ట్ బౌలర్ కూడా 200 మ్యాచ్‌లు ఆడలేదు. ఆ ఘనత సాధించిన ఫస్ట్ ఇండియన్ పేసర్‌గా భువనేశ్వర్ నిలిచాడు. అంతేకాదు, ఐపీఎల్ లో 200 పైగా వికెట్లు తీసిన ఏకైక ఫాస్ట్ బౌలర్ కూడా అతనే కావడం విశేషం. ఈ అరుదైన రికార్డుపై భువనేశ్వర్ కుమార్ స్పందిస్తూ తన సంతోషాన్ని పంచుకున్నాడు. ఏ మైలురాయి అయినా స్పెషలే అని, కానీ 200 మ్యాచ్‌లు ఆడటం అనేది నిజంగా ఒక బిగ్ అచీవ్‌మెంట్ అని ఆనందం వ్యక్తం చేశాడు. అందుకే చాలా గర్వంగా, హ్యాపీగా ఉందని, ముఖ్యంగా గతేడాది కప్పు గెలిచిన జట్టులో ఉంటూ, ఈ సీజన్ లో కూడా అద్భుతంగా రాణిస్తున్న సమయంలో ఈ రికార్డ్ రావడం ఇంకాస్త స్పెషల్ ఫీలింగ్ ఇస్తోందని పేర్కొన్నాడు. తన కెరీర్‌లో ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. వాటన్నిటిలో ఒకదాన్ని ఎంచుకోవడం కష్టమే కానీ, ఇన్నేళ్ల ప్రయాణంలో తన తొలి వికెట్ మాత్రం ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపాడు. అక్కడి నుండే ఈ జర్నీ మొదలైందని భువీ తన మనసులోని మాటను చెప్పాడు. ప్రస్తుత కాలంలో టీ20 ఫార్మాట్ చాలా వేగంగా మారిపోతోంది. ముఖ్యంగా పవర్‌ప్లేలో బ్యాటర్లు విరుచుకుపడుతున్నారు. దీనిపై భువనేశ్వర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాటర్ల అప్రోచ్ పూర్తిగా మారిపోయిందని, పవర్‌ప్లేలో వాళ్ళు చాలా అగ్రెసివ్‌గా ఆడుతున్నారని విశ్లేషించాడు. ఇలాంటి కండిషన్స్‌లో బౌలర్లు నిరంతరం తమ గేమ్ ను ఇంప్రూవ్ చేసుకోవడం ఒక పెద్ద ఛాలెంజ్ అని, కానీ తాను మాత్రం ఎప్పుడూ తన బేసిక్స్‌ను బలంగా ఉంచుకోవడానికే ట్రై చేస్తానని, అదే తనను ఇన్ని ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా ముందుకు నడిపిస్తోందని వివరించాడు.

# వీర్లపల్లి గ్రామంలో భారీ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం - 50 బైక్‌లు సీజ్





జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో నేర నియంత్రణ,ప్రజా భద్రత దృష్ట్యా గోదావరిఖని 2 టౌన్ సీఐ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సీఐ ప్రసాద్‌రావు, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్ పాల్గొని గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఫ్రాడ్స్,ఫేక్ లింకులు, ఓటీపీ మోసాల వంటి నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామాల్లో జరుగుతున్న ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించి సుమారు 50 బైక్‌లను సీజ్ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. పత్రాలు లేని మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు సీఐ తెలిపారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతం చేయండి



ఓదెల/ పెద్దపల్లి మే08(అక్షరం న్యూస్)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కారంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఆదేశాలతో ఈరోజు ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగిందని దీని ఉద్దేశం భారత ప్రధానమంత్రి ఈనెల 10వ తారీఖున సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు వచ్చే సందర్భంగా బహిరంగ సభను అత్యధికంగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఈ బహిరంగ సభకు ప్రత్యేక రైలను కేటాయించడం జరిగిందని కొలనూరు ఓదెలా పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో ఉదయం 11 గంటలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారని ఈ రైల్లో ద్వారా అత్యధికంగా ప్రజలు కార్యకర్తలు హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడితో పాటు తీర్థాల కుమారస్వామి మెరుగు సారంగం రామినేని రాజేంద్రప్రసాద్ రాచర్ల అశోక్ చింతల సత్యనారాయణ దాత రాకేష్ . తిరుపతి సాయి కృష్ణ తో పాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609